# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 87 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం 25-6-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## ఇరాన్-ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

- కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం
- కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూయార్క్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఇరాన్-ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది.

-మిగతా 2 లో



# రైతును రాజు చేయడమే మా లక్ష్యం

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

- వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం
- 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ
- కేసీఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే
- బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా
- రైతునేస్తం సభలో సీఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

హైదరాబాద్- జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
:రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు.

-మిగతా 2 లో



# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

## 9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ



- సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్
- రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్

-మిగతా 2 లో



## శత్రువును 22 నిమిషాల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టాం

- భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదు
- ముష్కరులు ఎక్కడ నక్కినా అంతం చేస్తాం
- మేడ్ఇన్ ఇండియా ఆయుధాలతో మోకాళ్లపై కూర్చోబెట్టాం

హైదరాబాద్-
ఆపరేషన్ సిందూర్' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదంపై భారత్ కఠినమైన విధానాన్ని ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు. ఉగ్రవాదంపై భారత్ దృఢవైఖరిని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని వ్యాఖ్యానించారు. భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదన్నారు. ముష్కరులు

-మిగతా 2 లో



## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ

పుణె,- జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే.

-మిగతా 2 లో



## బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

- తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంగ్మూలం
- నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు
- బీజేపి ఏంపీ ఈటెల రాజేందర్ ఆరోపణ

హైదరాబాద్,- జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం

-మిగతా 2 లో



## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

### జూలై 1 నుంచే అమల్లోకి కొత్త రేట్లు

న్యూఢిల్లీ జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మొయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటర్‌కు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. దీనిపై అధికారిక ప్రకటన

-మిగతా 2 లో

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



- రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష
- పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్,- జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)
చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్

-మిగతా 2 లో



## ఐఏఎస్ ఆమ్రపాలి కాటకు ఊరట..

తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు..!

హైదరాబాద్,
ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కాటకు క్యాట్‌లో ఊరట కలిగింది. ఆమెను తెలంగాణకే తిరిగి కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. డీవోపీటీ ఆదేశాలతో గతేడాది అక్టోబర్‌లో ఆమె ఏపీ కేడర్‌కు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఆమె తనను తెలంగాణకే కేటాయించాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆమ్రపాలి పిటిషన్‌ను కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ అనుమతి ఇస్తూ

-మిగతా 2 లో

# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్యముగిసిన యుద్ధం

(మొదటి తరువాయి)

ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డ్స (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్పడింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరించాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12 గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విరమణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రాయెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజుల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందించాలనుకుంటున్నాను. ఈ యుద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జరగదు. ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# రైతును రాజు చేయడమే మా లక్ష్యం

(మొదటి తరువాయి)

రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ' అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

(మొదటి తరువాయి)

బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం ప్రక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి తరువాయి)

మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరఫున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

(మొదటి తరువాయి)

రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తున్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నాం. 93.7లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలకు రూ. 95,351 కోట్లు ఖర్చు చేస్తున్నాం అని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని.. మరో 30 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయనున్నామని స్పష్టం చేశారు. 'నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాల 25 ఎకరాల్లో.. 200 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్నాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## శత్రువును 22 నిమిషాల్లోనే మోకాళ్లపై కూర్చోబెట్టాం

(మొదటి తరువాయి)

ఎక్కడ నక్కినా అంతం చేస్తామని మోదీ తీవ్రంగా హెచ్చరించారు. జాతి ప్రయోజనాల దృష్ట్యా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్‌పై ఉగ్రదాడులను సహించేది లేదు. మన దేశంపై దాడులకు పాల్పడిన ముష్కరులు ఎక్కడ నక్కినా విడిచిపెట్టం. పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణలో భారతదేశంలో తయారైన ఆయుధాలు తమ ప్రభావాన్ని చూపించాయి. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించాం. సైనిక అవసరాల కోసం విదేశాలపై మనం ఇప్పుడు తక్కువగా ఆధారపడుతున్నాం. ఆపరేషన్ సిందూర్‌లో దీని ప్రభావం కనిపించింది. దేశీయంగా తయారైన ఆయుధాలతో 22 నిమిషాల్లోనే పాకిస్థాన్‌ను మన సైన్యం మోకాళ్లపై కూర్చోబెట్టింది. భారతీయుల రక్తాన్ని పారించిన ఉగ్రవాదుల స్థావరాలు ఎక్కడా సురక్షితం కాదని నిరూపించాం' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

(మొదటి తరువాయి)

ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి

## ఐఏఎస్ ఆమ్రపాలి కాటకు ఊరట..

(మొదటి తరువాయి)

తిరిగి తెలంగాణకు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది.స్తవానికి తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్ అధికారుల్లో వాణీ ప్రసాద్, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి, ప్రశాంతితో పాటు ఐఏఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి వంటి ఐపీఎస్ అధికారులను కేంద్రం ఏపీ కేడర్‌ను కేటించింది. తెలంగాణకు కేటాయించగా.. ఏపీలో కొనసాగుతున్న అధికారులైన సృజన, శివశంకర్, హరికిరణ్‌తో పాటు పలువురు ఐఏఎస్ అధికారులను తిరిగి తెలంగాణకు వెళ్లాలని డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. డీవోపీటీ ఆదేశాలతో ఆయా అధికారులు ఏపీలో రిపోర్ట్ చేశారు. ఆ తర్వాత వారికి ఏపీ ప్రభుత్వం పలు శాఖల బాధ్యతలు అప్పగించింది. అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆమ్రపాలి ఆశ్రయించారు. తెలంగాణలో కొనసాగించేలా మధ్యంతర ఉత్తర్వులు కోరారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరారు. న్యాయంగా తెలంగాణలోనే కొనసాగించాలని.. కేంద్ర ప్రభుత్వానికి అందించిన సిఫారసులను పరిగణలోకి తీసుకోవాలని విన్నవించారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

(మొదటి తరువాయి)

లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

**2025 జూన్ 25, బుధవారం తెలుగు పంచాంగం**




**మాసం - పక్షం**

మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)

పక్షం: కృష్ణపక్షం

**తిథి**

అమావాస్య: జూన్ 24, సాయంత్రం 6:59 - జూన్ 25, మధ్యాహ్నం 4:01

ప్రకాశన: జూన్ 25, మధ్యాహ్నం 4:01 - జూన్ 26, ఉదయం 1:15

**నక్షత్రం**

మృగశిర: జూన్ 24, మధ్యాహ్నం 12:54 - జూన్ 25, ఉదయం 10:40

ఆర్ద్ర: జూన్ 25, ఉదయం 10:40 - జూన్ 26, ఉదయం 8:50

**సూర్యోదయం - సూర్యాస్తమయం**

సూర్యోదయం: ఉదయం 5:47

సూర్యాస్తమ్యం: సాయంత్రం 6:49

**చంద్రోదయం -చంద్రాస్తమయం**

చంద్రోదయం: ఉదయం 4:10

చంద్రాస్తమ్యం: సాయంత్రం 6:00

**శుభ సమయాలు**

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:11 -4:59

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:52 - 12:44

అమృతకాలం: ఉదయం 2:41 - 4:08 మరియు మధ్యాహ్నం 10:01 -11:27

**అశుభ సమయాలు**

రాహుకాలం: మధ్యాహ్నం 3:34 - 5:12

యమగండం: ఉదయం 9:03 - 10:40

గులిక కాలం: మధ్యాహ్నం 12:18 - 1:56

దుర్ముహూర్తం: ఉదయం 8:24 -9:16, రాత్రి 11:12 - 11:56

వర్జ్యం: ఉదయం 5:59 - 7:26, సాయంత్రం 5:59 - 7:26

# మేడ్చల్‌లో దారుణం

**ప్రేమకు అడ్డుగా మారిందని తల్లిని హత్య చేసిన కూతురు**



**జీడిమెట్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మేడ్చల్ జిల్లా జీడిమెట్లలో మానవత్వాన్ని కలచివేసే దారుణం చోటుచేసుకుంది. ప్రేమకు అడ్డు వస్తోందన్న కోపంతో పదో తరగతి విద్యార్థిని తన ప్రియుడు, అతని సోదరుడితో కలిసి కన్న తల్లినే నిద్రలో హత్య చేసిన ఘోర సంఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. నగరంలోని ఎన్ఎల్‌బీ నగర్‌లో నివసించే అంజలి (39) అనే మహిళ తన కూతురు తేజశ్రీకి ప్రేమ వ్యవహారం మానమంటూ మందలించిందని సమాచారం. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న తేజశ్రీ, తన ప్రియుడు పగిల్ల శివ, అతని సోదరుడు పగిల్ల యశ్వంత్‌తో కలిసి అత్యంత పాశవికంగా తల్లిని హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అంజలిని గొంతు నులిమి, రాడ్లతో తలపై కొట్టి నిస్సహాయ స్థితిలో చంపినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దివ్యాంగులకు చేయూతగా రాయితీ చెక్కుల పంపిణ

**-పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయరమణ రావు సానుభూతి చాటారు**



**పెద్దపల్లి, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: పెద్దపల్లి పట్టణంలోని ఆర్.కే గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శాసనసభ్యులు విజయరమణ రావు దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ చెక్కులను పంపిణీ చేశారు. పెద్దపల్లి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడుగురు లబ్ధిదారులకు మొత్తం 3 లక్షల 37 వేల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. "ప్రతిఒక్కరి జీవనోన్నతి ప్రభుత్వ బాధ్యత. దివ్యాంగ సోదరుల జీవితాల్లో కొద్దొక వెలుగు తీసుకురావడమే మా ప్రయోజనం," అని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా మార్చారు.

# సామాజిక హితానికి సంగీత సౌరభం

**పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరేష్ దండు తో గాయకుడు అసర బాలు భేటీ**



**హైదరాబాద్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరేష్ దండు, ప్రముఖ సామాజిక సాంస్కృతిక రచయిత మరియు గాయకుడు అసర బాలుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో పర్యావరణ పరిరక్షణ సమితి సంస్థతో కలిసి ప్రకృతి సంక్షేమానికి చురుకుగా పని చేయవలసిందిగా బాలుని నరేష్ దండు ఆహ్వానించారు.

**బాలు ఈ సూచనకు స్పదిస్తూ ం**

"సమాజ శ్రేయస్సు కోసం, ప్రకృతి పరిరక్షణ కోసం నా శక్తి మేరకు ఎల్లప్పుడూ ముందుంటాను. పర్యావరణ పరిరక్షణ సమితి కార్యక్రమాల్లో పాల్గొనడం నా బాధ్యతగా భావిస్తున్నాను," అని అభిప్రాయపడ్డారు. ఈ కలయిక పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ఓ స్ఫూర్తిదాయక మైలురాయిగా నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తపరచిన నరేష్ దండు, కళా వ్యక్తుల భాగస్వామ్యం సామాజిక చైతన్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తుందని పేర్కొన్నారు.

# రైతు పండుగ రైతు భరోసా సంబరాలు



**అమ్రాబాద్,జూన్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

అమ్రాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసలు గుప్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలితాలు.ఈ పండుగలకు నిదర్శనమని రైతులు పేర్కొన్నారు. పండుగ రైతు, రైతు భరోసా,తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలు 70 లక్షల మందికి రైతన్నలకు రైతు భరోసా సహాయం అందజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో భాగంగా రైతులకు రైతు భరోసా సహాయం, రైతులకు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రజా పాలనలో భాగంగా ప్రజలందరికీ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం, రాజీవ్ యువ వికాసం, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం,మహిళలందరికీ సిలిండర్, ఉచిత సబ్సిడీ పథకం, అర్హులైన అభ్యర్థులందరికీ అందించడం జరిగింది రైతులు తమ ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసినందుకు కృతజ్ఞతగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి, పాలాభిషేకం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# హుస్నాబాద్ కు మంజూరైన

## శాతవాహన యూనివర్సిటీ



**హుస్నాబాద్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు తీసుకోవచ్చని రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంవత్సరం ప్రారంభం కావాలనే పట్టుదలతో మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. హుస్నాబాద్ వెనుకబడ్డ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అదేవిధంగా కరీంనగర్ కు లా కాలేజ్ కూడా మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు పార్టీలకు అతీతంగా అందరూ అండగా నిలవాలని కోరారు.

# పార్టీ నిర్మాణంపై సిపిఎం శిక్షణ తరగతులు

**మిర్యాలగూడ నియోజకవర్గంలో రెండో రోజు రాజకీయ శిక్షణ తరగతులు**




**మిర్యాలగూడ, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మిర్యాలగూడ నియోజకవర్గ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజుకు చేరుకున్నాయి. శనివారం జరిగిన మొదటి సెషన్‌లో "పార్టీ నిర్మాణం" అంశంపై క్లాస్ నిర్వహించారు. ఈ తరగతికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు బోధన చేశారు. పార్టీ నిర్మాణంలో కార్యకర్తల పాత్ర, కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రాముఖ్యత, ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యం వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలు, నాయకులు, యువ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ తరగతుల ద్వారా పార్టీ శక్తిని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలతో గ్రామాల్లో ఉత్సాహం



**గుడిపల్లి, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గుడిపల్లి మండల కేంద్రం మరియు మాదాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో హర్షాతిరేకం నెలకొంది. అధికారికంగా ముగ్గు వేయడంతో శంకుస్థాపనలు జరిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ "ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కలను నిజం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే బాలు నాయక్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. మేమంతా ఈ ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాము" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి ఉప్పల వెంకటేష్ విరాళం



**మాడుగుల, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మాడుగుల మండలం, ఇర్విన్ గ్రామంలో నిర్మాణాత్మక దశలో ఉన్న ఎల్లమ్మ తల్లి దేవాలయానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయిన ఉప్పల వెంకటేష్ ఆలయ అభివృద్ధి కోసం 51 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఊపల వెంకటేష్ మిత్రమండలి అధ్యక్షుడు షేక్ టిప్పు సుల్తాన్ దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పుల వెంకటయ్య, మాజీ ఎంపీ పబ్బు యాదయ్య, మాజీ సర్పంచ్ రాజమోని జంగయ్య, పగడాల వెంకటేష్, పబ్బు ప్రవీణ్, రాజు, జంగయ్య, నరసింహ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 25వ. వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**మెట్ పల్లి జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

మెట్ పల్లి పట్టణంలోని 25వ. వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,వార్డు ఆఫీసర్ మధులత, పట్టణ కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్, మాజీ కౌన్సిలర్ మరి సహదేవ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ %వీ.ణ%. ముదస్సార్ మరియు లబ్ధిదారులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఐదు నిమిషాల్లో మెదడుకు మేధో మేలుకల!





మన శరీరంలో శ్రద్ధగా చూసుకోవలసిన అతి ముఖ్యమైన భాగం – మెదడు. అది నిత్యం పని చేస్తూనే ఉంటుంది. కానీ దానికి ఇచ్చే విశ్రాంతి, శ్రద్ధ చాలా తక్కువ. గంటల తరబడి యోగా, ధ్యానం చేయకుండానే కేవలం రోజుకు ఐదు నిమిషాల 'సూక్ష్మ అలవాట్ల'తోనే మెదడును పదునుగా మార్చుకోవచ్చు! తాజాగా న్యూరో సైన్స్ పరిశోధనలు చెబుతున్న ప్రకారం, ఈ అలవాట్లు వృద్ధాప్యంలో మెదడు మందగించడం నుంచి కాపాడగలవు కూడా.

అలాగే ఇవి మన ఓవరాల్ మానసిక నైపుణ్యాలకు కూడా దిక్సూచిగా నిలుస్తాయి. మరి ఆ ఐదు నిమిషాల మేధో మంత్రాలేమిటో ఓసారి చూద్దాం!

**ముక్కుతో ఊపిరి మెదడుకి ఉత్తేజం!**

ప్రాణం పోసే శ్వాస .. కానీ దానిని ముక్కు ద్వారా తీసుకుంటేనే మెదడుకు నేరుగా అనుసంధానం కలుగుతుంది. Olfactory Bulb మీదుగా శ్వాస మెమరీ కేంద్రాలను ఉత్తేజితం చేస్తుంది. ముక్కుద్వారా ఊపిరి తీసుకునే వారి మెమరీ సామర్థ్యం, నోటిద్వారా పీల్చేవారితో పోలిస్తే 40 శాతం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

**బాక్స్ బ్రీతింగ్ – నిర్ణయం లోపలే తీసుకోండి!**

నాలుగు సెకన్ల శ్వాస ... నాలుగు సెకన్ల నిలిపివేత... నాలుగు సెకన్ల విడుల ... మరో నాలుగు సెకన్లు ఖాళీ .. ఇలా నాలుగు దశల శ్వాసను కలిపిన బాక్స్ బ్రీతింగ్ వల్ల మెదడులోకి 25 శాతం అదనపు ఆక్సిజన్ చేరుతుంది. పారాసింపాథెటిక్ నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తూ, కోర్టిసాల్ స్థాయిలను తగ్గించి ఒత్తిడిని నియంత్రిస్తుంది. ఒకే రోజు ఈ శ్వాస విధానం 10 శాతం ఫోకస్‌ను పెంచితే నెల రోజుల పాటు చేస్తే 40 శాతం మెరుగైన మెదడు పనితీరు కనిపిస్తుంది.

**డెస్క్ దగ్గరే వ్యాయామం చిన్న కదలికలు, పెద్ద ప్రయోజనం**

ఒక ప్రముఖ అధ్యయనంలో, అధిక తీవ్రత గల వ్యాయామం చేసినవారు రెండు గంటలపాటు మెరుగైన మెదడు పనితీరు చూపారని వెల్లడైంది. BDNF అనే ప్రొటీన్ విడుదలై మెదడు న్యూరాన్ల వృద్ధికి తోడ్పడుతుంది.

ఐదు నిమిషాల్లో డెస్క్ వద్దే చెయ్యగలిగే వ్యాయామాలు:

- 30 సెకన్ల బాడీవెయిట్ స్క్వాట్స్
- 30 సెకన్ల ఆర్మ్ సర్కిల్స్
- 30 సెకన్ల హై నీస్
- 30 సెకన్ల వాల్ పుషప్స్

ఈ కదలికల వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి, మీ ఆలోచన శక్తి బలపడుతుంది.

**మేధో మేలుకు 'కొత్త'ను పరిచయం చేయండి!**

పజిల్స్, గేమ్స్ సరే... కానీ రోజూ ఒక కొత్త పదం నేర్చుకుని దాన్ని మూడు వేర్వేరు సందర్భాల్లో ఉపయోగించండి. చిన్న గణిత సమస్యను బుద్ధిబలంతోనే (కాగితం లేకుండా) పరిగణించండి. లేదా ఓ సాధారణ వస్తువుకు అసాధారణ వినియోగాన్ని ఊహించండి. ఈ రకమైన నూతన అనుభవాలు మెదడులోని వేర్వేరు భాగాలను యాక్టివేట్ చేస్తూ, క్రియేటివ్ ఆలోచనలకు వేదికవుతాయి. అదే నిజమైన న్యూరోప్లాస్టిసిటీ!

**సంగీతంతో మెదడుకు ముద్దు!**

"సంగీతం వినటం మేధస్సుకు శాంతిని ఇస్తుంది" అనే మాట కేవలం భావుకత కాదు శాస్త్రీయంగా సరైనది కూడా.

గిటార్, పియానో వాయించడం వల్ల మాత్రమే కాదు బీట్‌కి సరిపడేలా వేళ్లతో ట్యాప్ చేయడం వంటివి కూడా మెదడులోని మోటార్ కార్టెక్స్, ఆడిటరీ కార్టెక్స్, అటెన్షన్ కేంద్రాలను ఉత్తేజితం చేస్తాయి. ఇది cognitive stimulation కు బలమైన ఉపకరణంగా మారుతుంది.

**ఐదు నిమిషాల సంభాషణ మేధో మంత్రం!**

కొత్త వ్యక్తులతో ఐదు నిమిషాల లోతైన సంభాషణ – ఇది మెదడుకు అసలైన వ్యాయామం. వయస్సులో తేడా గలవారితో మాట్లాడటం వల్ల వేరే దృక్కోణాలను అర్థం చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది.

వీడియో కాల్, ప్రత్యక్ష సంభాషణలు టెక్స్ట్ మెసేజుల కంటే మెదడుపై మంచి ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి ప్రతిరోజూ కొద్దిసేపు, చిన్న సంభాషణలతో మేధస్సుకు మాయచేస్తే ఫలితాలు గొప్పవే!

ఐదు నిమిషాలు! అవును ఈ ఐదు నిమిషాల అలవాట్లు మీ మెదడును పదునుగా, మేధో శక్తిని బలంగా మార్చే మార్గాలు. ఇవి మీ ప్రస్తుత జీవితానికే కాక భవిష్యత్ వృద్ధాప్యాన్ని బలంగా ఎదుర్కొనడానికీ సాయపడతాయి. కాబట్టి... మీ డైలీ రూటీన్‌లో ఐదు నిమిషాలు మీ మెదడుకోసం కేటాయించండి. అది మీ జీవితానికి మంచి జ్ఞాపకాల బహుమతిగా తిరిగి వస్తుంది!

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



# పేదల పండుగగా కొత్త రేషన్ కార్డులు

**పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయరమణ రావు చేతుల మీదుగా 480 కార్డుల పంపిణీ**



**పెద్దపల్లి, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు పథకాల జలధారలా వరాల వర్షం కురిసింది. నియోజకవర్గ కేంద్రంలోని ఆర్.కే. గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు 480 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. **ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ**

"పది ఏళ్లుగా నిలిచిపోయిన రేషన్ కార్డులను ప్రజల ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరు చేయడం జరిగింది. బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. ప్రజలను నెట్టిన ప్రభుత్వం వాళ్లది," అని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి ?10 లక్షలకు పెంపు, రైతు భరోసా ద్వారా నేరుగా ఖాతాల్లో సాయం వంటి చర్యలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. 'రైతన్నల మొహాల్లో చిరునవ్వు కాంతికిరణంలా వెలిగే విధంగా కార్యక్రమాలు అమలు చేస్తాం. వడ్ల బోనస్‌ను ఘనంగా జమ చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆదరణే బలంగా ఉంది," అని ఎమ్మెల్యే విజయరమణ రావు నడుముగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, రెవెన్యూ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా కోటగిరి వెంకటస్వామి

**మెట్ పల్లి జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ మరియు సమాచార హక్కు విభాగం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందించడం జరిగింది. తమ నియామకానికి సహకరించిన కమిటీ చైర్మన్ పొన్నం



అశోక్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మాజీ మంత్రువర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, నిజామాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్, జగిత్యాల జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ్ సలీమ్ లకు ధన్యవాదాలు తెలియజేసిన కోటగిరి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# శిలాఫలకాలు ఉన్నాయి కానీ రోడ్లు ఎక్కడ

**బీఆర్ఎస్ నాయకుల నిరసన**



**వెల్దండ, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వెల్దండ మండలంలోని రాచూరు గ్రామంలో రహదారి నిర్మాణానికి శిలాఫలకాలు తగిలించినప్పటికీ, ఏ పనిచేసిన దాఖలాలు కనిపించవని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్ల మధుసూదన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి అలీమ్‌లు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. "రాచూరు, కంటోనపల్లి, పోతేపల్లి గ్రామాలకు 22.75 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పి నాలుగు నెలలు గడిచినా, రోడ్డుపై ఒక్క పలక వేసిన దాని తప్ప ఒక్క పని జరగలేదు," అంటూ వారు మండిపడ్డారు. అదే తరహాలో బైరాపూర్, అజిలాపూర్, గొల్లోనపల్లి నుండి మర్రిగుంట తండా వరకు, చంద్రంపల్లి గ్రామాలకూ శిలాఫలకాలు మాత్రమే ఉండి పనులు కనిపించవని తెలిపారు. 'పాత ఫలకాలు పనిలేకుండా ఉంటే కొత్తవి పెట్టడం ఎందుకు? ప్రజలను మభ్యపెట్టే రాజకీయ ప్రయత్నమే ఇది," అని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వస్థలం అయిన నాగర్‌కర్నూల్ జిల్లాలోనే ఈ పరిస్థితి కొనసాగుతుండటం ప్రభుత్వ నిర్వీర్యతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. "ఇలాంటి శూన్యత ఉంటే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భూస్థాపితం కావడం ఖాయం," అని నేతలు హెచ్చరించారు. ఈ సమావేశంలో బండి మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, జోగు రవికుమార్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**రైతుబంధు నిధుల జమపై అచ్చంపేటలో కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సవం**




**అచ్చంపేట, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్రవ్యాప్తంగా రైతులకు 'రైతుబంధు' నిధులు తక్కువ సమయంలోనే ఖాతాల్లోకి జమ చేసిన నేపథ్యంలో%ా% రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అచ్చంపేట పట్టణ కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం పదివేల కోట్లు రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే జమ చేయడాన్ని రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆనందంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో పాలాభిషేకంతో పాటు ఘనమైన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ చైర్ పర్సన్ రజిత మల్లేష్, రఘురాం, కుంద మల్లికార్జున్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా యుద్ధోన్మాదాన్ని ఖండించండి

**-యుద్ధం వద్దు..శాంతి కావాలి**
**-ఇరాన్ పై అమెరికా వైమానిక దాడులు నిరసిస్తూ వామ పక్ష పార్టీల నిరసన**




**కరీంనగర్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జరిపిన వైమానిక బాంబు దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున వామపక్ష పార్టీల కేంద్ర కమిటీల పిలుపుమేరకు స్థానిక గీతా భవన్ చౌరస్తాలో సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టాయి.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా జిందం ప్రసాద్ లు మాట్లాడారు. సామ్రాజ్యవాద ఆధిపత్యం కోసమే అమెరికా ఇరాన్ పై వైమానిక బాంబు దాడులకు పాల్పడిందని ఈ దాడులు అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను పెంచుతున్నాయని, పచ్చిమాసియాదేశాలను అస్థిరపరుస్తున్నాయని అన్నారు. ఈ యుద్ధాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఏర్పడతాయని, భారతదేశం కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, అమెరికా యుద్ధోన్మాదాన్ని శాంతి కాముకులు, అభ్యుదయ వాదులు, ప్రగతిశీల శక్తులు ఖండించాలన్నారు. ఇరాన్లో అన్వాయిదాలు ఉన్నాయన్న నేపంతో ఏ ఆధారాలు లేకుండా ఏకపక్షంగా ఇరాన్ పై ఈ వైమానిక దాడులకు పాల్పడిందన్నారు. పశ్చిమ ఆసియా పై ఆధిపత్యం చెలాయించడానికి అమెరికా ఈ దుశ్చర్యలకు పాల్పడుతుందని అన్నారు. పశ్చిమ ఆసియా పై ఆధారపడిన భారత దేశ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు హార్మోజ్ జల సంధి మూసివేస్తే ప్రపంచానికే తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి అన్నారు. అమెరికాతో పాటు ఇతర దేశాల ప్రజలు ఆందోళన బాట పట్టారన్నారు. శాంతి కావాలని ర్యాలీలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు.యుద్ధం కోసం కాదు ప్రజల అవసరాల కోసం ఖర్చు చేయండి అంటూ అమెరికాలో ఆందోళనలు నిర్వహించడం ప్రపంచశాంతికి నిదర్శనమని అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని అమాయక ప్రజల ప్రాణాలు కాపాడాలని అన్నారు. అంతర్జాతీయ చట్టాలను బేఖాతరు చేస్తూ తమ మాట వినని దేశాలపై అమెరికా దాడులు చేస్తుందన్నారు. శాంతిని కోరుకునే వారందరూ అమెరికా దాడులను ఖండించాలన్నారు. రోనాల్డ్ ట్రంప్ వైఖరితో పచ్చిమాసియా దేశాలు బగ్గు మంటున్నాయని భారతదేశం యువత పొట్ట చేత పట్టుకొని ఉద్యోగం కోసం అమెరికాకి వెళ్తే చేతులకు సంకెళ్లు వేసి కాళ్లకు బేడీలు వేసి అత్యంత క్రూరంగా హింసించి భారతదేశానికి తమ విమానాల్లో పంపించారన్న విషయం మరువకూడదన్నారు. ఇప్పటికే ఈ యుద్ధాల పట్ల వివిధ దేశాల అధ్యక్షులు స్పందించారని వెంటనే భారత ప్రధాని మోడీ ఇండియా వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. యుద్ధాల వల్ల ఒక్క అమెరికా దేశానికి మాత్రమే లాభం జరుగుతుందని మిగతా దేశాలన్నీ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలు హరించవేయబడతాయన్నారు. యుద్ధాల వల్ల పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలన్నారు.
అమెరికా యుధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, గిట్ల ముకుంద రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిన్నెర మల్లమ్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, నాలపట్ల రాజు , కే బుచ్చన్న యాదవ్, మచ్చ రమేష్, ఆర్ వెంకటేష్ సిపిఎం జిల్లా నాయకులు జి తిరుపతి నాయక్ ,కనుక రాజు, రాయి కంటి శ్రీనివాస్ తిరుమలయ్య,సన్నీ సతీష్, ప్రభాకర్ రెడ్డి సిపిఐ నాయకులు సత్యం శ్రీనివాస్ రమేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ప్రధాని నరేంద్ర మోడీ "ఏక్ పెడ్ మా కే నామ్ " అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారు..

**-అమ్మకు గౌరవం కల్పిస్తూ మరోవైపు పర్యావరణ రక్షణకు పాటుపడాలి...**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....**



**కరీంనగర్, జూన్ 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరు పైన ఒక చెట్టు) అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారని, ఈ మహా యజ్ఞం ప్రారంభించిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా 100 కోట్ల మొక్కలు నాటబడ్డాయని , అమ్మ పేరు పై చెట్టు పెంచడం మహత్తర కార్యక్రమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా రాష్ట్ర పార్టీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే నినాదం ,ప్రోగ్రాంలో భాగంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాజా మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని రామచంద్రపూర్ కాలనీలో స్థానిక మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని , ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ ఓవైపు అమ్మకు గౌరవం కల్పిస్తూనే , మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి లాంటి ప్రకృతిని కాపాడుకున్న వారిమవుతామని వివరించారు. ఈ సృష్టిలో మనుషులే కాకుండా సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందకరంగా ఆరోగ్యంగా కొనసాగాలంటే కచ్చితంగా స్వచ్ఛమైన గాలి , నీరు ఉండాలని తెలిపారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు , రాష్ట్ర పార్టీ సూచన మేరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా భారీ ఎత్తున చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఈ సునీల్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ దూలం కల్యాణ్ , బండ సుమ , దేశ శిల్పా, గాయత్రి, ప్రేమలత, చంద్రకళ ,తేజశ్రీ, కొత్తపల్లి అరుణ, కొత్త మహేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ తిప్పారపు శ్రీనివాస్ , బొడ్ల శ్రవణ్, విమల్, రమేష్, పాక ప్రసాద్, దామసాయి, సంతోష్, ?మహేష్ తదితరులతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మత్తు బానిసత్వానికి చెక్ విద్యార్థులే మార్గదర్శులు

**మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు**



**కరీంనగర్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ మాదకద్రవ్య వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్ణపురి కాలనీలోని శ్రీ చైతన్య హై స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి" అనే నినాదంతో ఈ చైతన్య కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల మధ్య వ్యాసరచన, డ్రగ్స్ పై అవగాహన పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ "మాదకద్రవ్యాల నిర్మూలనకు యువతీ యువకులే మార్గదర్శులు కావాలి. మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు నో చెప్పే ధైర్యాన్ని కల్గించుకోవాలి," అని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వంటి విపత్తులను నియంత్రించేందుకు పోలీసులు నిత్యం నడుస్తున్నారని, గ్రామ స్థాయిలో విద్యాసంస్థలతో కలిసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యువతలో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ ఏ. లక్ష్మారెడ్డి, శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళపల్లిలో బీజేపీ రచ్చబండ కార్యక్రమం

**కేంద్ర పథకాల పై అవగాహన కల్పించిన కండె హరిప్రసాద్**



**ఆమనగల్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఆమనగల్ మండలం మంగళపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ (కేకె), బూత్ అధ్యక్షులు కొప్పు నర్సింహ, ఎం.శ్రీశైలం యాదవ్ ల ఆధ్వర్యంలో గ్రామస్థులతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతోంది. స్వచ్ఛ భారత్, పీఎం కిసాన్, ఉజ్వలా, జనధన్, ముద్రా వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయి," అని పేర్కొన్నారు. ఈ పథకాల ప్రయోజనాలు ప్రతి ఇంటికీ చేరాలని, కార్యకర్తలు తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. రచ్చబండలో తాగునీరు, రహదారులు, ఉపాధి అవకాశాలు వంటి స్థానిక సమస్యలపై చర్చ జరిగింది. వాటిని సంబంధిత అధికారులకు తేవాలని నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం "అమ్మ పేరుతో మొక్కలు నాటడం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ గోరటి నర్సింహ, బీజేవైఎం అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్, బీసీ, ఎస్సీ, కిసాన్ మోర్చాల నాయకులు, బూత్ ఇన్‌చార్జులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో స్కూల్ బస్సు ఢీ కొని వ్యక్తి మృతి



**శేరి లింగంపల్లి**
**జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్కూల్ బస్సు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీహెచ్ఈఎల్ ఎల్ఐజీ కాలనీ లో పారిపెల్లి పవన్ కుమార్(43), భార్య సంధ్యారాణి, ఇద్దరు కూతుర్లతో కలిసి నివాసం ఉంటున్నారు. పని నిమిత్తం పవన్ కుమార్ కొండాపూర్ నుండి మియాపూర్ కు హెూండా యూనికాన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు . ఈ క్రమంలో హఫీజ్పేట్ ఫ్లైఓవర్ వద్ద చిరెక్ స్కూల్ బస్సు నం టీ యస్ 07 యూ హెచ్ 4907 వెనుక నుండి వేగంగా వచ్చి బైక్ ను ఢీకొన్నది.దీంతో తీవ్రగాయాలైన పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన వెంటనేబస్ డ్రైవర్ బస్సుతో సహా అక్కడి నుండి పారిపోయాడు ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ప్రమాదానికి కారణమైన చిరెక్ స్కూల్ యాజమాన్యం తో పాటు బస్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న మియాపూర్ పోలీసులు.

# ప్రజా ప్రభుత్వంలో రైతులకే తొలి ప్రాధాన్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






**కడ్తాల్,జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రైతు భరోసా విజయోత్సవల్లో భాగంగా మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయిలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, యట నరసింహ, గుడురు శ్రీనివాస్ రెడ్డి, బిచ్చ నాయక్, బిక్య నాయక్, మండల అదికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి పాలాభిషేకం



**వెల్దండ,జూన్ 24( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు రైతుబంధు డబ్బులు వారి అకౌంట్లో వేసిన సందర్భంగా, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, రైతుబంధు నిధులు విడుదల చేసి వారి అకౌంట్లో జమ చేయడం జరిగింది. కనుక వెల్దండ మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు వేదిక దగ్గర పాలాభిషేకం చేయడం జరిగింది. రైతులు రైతు పండుగ సంబరాలు వెల్దండ మండల కేంద్రంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్ర శీను నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్, సిమ్ముల తిరుపతిరెడ్డి, జంగిలి కొండల్, గుద్దటి కిష్టాలు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢం ఆరంభంతో గోరింటాకు సందడి

పోతుగంటి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో మహిళల భక్తి-ఆరోగ్య చైతన్యం



**హుస్నాబాద్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆషాఢ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి పోతుగంటి సుజాత రెడ్డి ఆధ్వర్యంలో మహిళలతో గోరింటాకు కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పరస్పరంగా గోరింటా పెట్టుకొని, దీనిలోని ఆరోగ్య ప్రయోజనాలను పరిచయం చేసుకున్నారు. "గోరింట ఆభరణ కాదు, ఆరోగ్యానికి ఆశ్వాసం" అనే భావనతో గోరింటాకు చరిత్ర, ప్రయోజనాలపై చర్చ జరిగింది. కార్యక్రమంలో శ్రీమతి విజయ, పద్మ, రాధ, మమత, సుహాసిని, రజిత ఠాగూర్, అక్షయ రెడ్డి, అమితా రావు, లలిత మహేశ్వరి, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చిన్న శంకరంపేట్ జూన్ 24 జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేశారు, కొండాపూర్ గ్రామానికి చెందిన రాజుకు 60000 రూపాయల చెక్కును సాన సత్యనారాయణ అందజేశారు, ఎమ్మెల్యే రోహిత్ సహాయంతో మండలంలోని 12 మందికి 3,20,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు సాన సత్యనారాయణ తెలిపారు,

# కాకతీయ యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తే ఊరుకోం

-విద్యార్థుల కొరకు పోరాడే ఎస్ఎఫ్ఐ నయకులను అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం.
-ప్రభుత్వ యూనివర్సిటీ భూములను పరిరక్షించుకుందాం
-చిట్యాల రాజు ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షులు




**కరీంనగర్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ ముందు,కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడుకుందాం అని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షులు చిట్యాల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ యూనివర్సిటీ భూములను రక్షించుకోవడం మనందరి బాధ్యత అని వాటిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తే విద్యార్థులందరం ఉవ్వెత్తున ఎగిసిపడుతమణి వారు అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కాకతీయ యూనివర్సిటీ యొక్క 15 ఎకరాల భూమిని కేటాయిస్తూ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చేసిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు అన్నారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం పాటుపడవలసిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వారి స్వంత ప్రయోజనాల కోసం మేధావులకు నిలయమైన కాకతీయ యూనివర్సిటీ భూములను మెల్లిమెల్లిగా ప్రభుత్వం లాక్కొని విద్యారంగానికి వెన్నుపోటు పొడిచే ప్రయత్నం కనిపిస్తుంది. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న భూములను రక్షించుకుందాం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందాం, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి యూనివర్సిటీలో భూములపైన వారికి కన్ను పడింది మొన్నటికీ మొన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తే విద్యార్థులు ఏ విధంగా తిరగబడ్డారో స్పష్టంగా కనబడింది కాబట్టి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను కబ్జా చేసే ప్రక్రియను విరమించుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రదేశాలలో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయి వాటిలో మంచి స్కూల్స్ ప్రారంభించి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉండాలి అంతేకానీ పరిశోధన చేసే పరిజ్ఞానవంతులని వెనుకబాటు వేసే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తే తిరగబడతామని వారు హెచ్చరించారు. అదేవిధంగా యూనివర్సిటీ నాయకులను జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మరియు కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు జస్వంత్ విద్యార్థులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన విశ్వవిద్యాలయాలలో కాకతీయ యూనివర్సిటీ ఒకటి...ఇందులో 24 పీజీ డిపార్ట్మెంట్సులో దాదాపు 7000-10000 మంది విద్యార్థులు చదువుతున్నారు...40 ఏళ్ల క్రితం ఈ యూనివర్సిటీ స్థాపించడానికి అప్పటి ప్రభుత్వం 672 ఎకరాలు కేటాయించగా ఇటీవలే 2021 లో అక్కడి కలెక్టర్ జరిపించిన GDPS సర్వేలో 51 ఎకరాలు కబ్జాకు గురి అయిందని వెల్లడించారు ఇది ఇలా ఉండగా ఇటీవలే తెలంగాణ రాష్ట్రం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కొరకు యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ 15 ఎకరాల భూమి కేటాయించడం సరికాదని శాతవాహన యూనివర్సిటీ కమిటీ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీకి సంబంధించిన భూములు కేవలం యూనివర్సిటీ అభివృద్ధి కొరకు మాత్రమే వాడాలని, రానున్న రోజుల్లో మళ్ళీ యూనివర్సిటీ అభివృద్ధి కోసం భూమి దొరకడం కష్టం అని , ఇప్పటికైనా కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ వారి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేని యెడల %ఎజఖ% లో జరిగిన పోరాటాలు మళ్ళీ కాకతీయ యూనివర్సిటీలో చేపడతామని యూనివర్సిటీ కమిటీని మరియు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు...మేము ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి వ్యతిరేకించట్లేదు...కానీ కాకతీయ యూనివర్సిటీ భూములలో నిర్మించడాన్నీ వ్యతిరేకిస్తున్నాం అని ఎస్యూ ఎస్ఎఫ్ఐ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వసంత్ నాయకులు వినోద్, దీక్షిత్, మహేందర్, ప్రవీణ్, తరుణ్, విష్ణు, మధుకర్ ,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవే శ్రీకారం వాసవి క్లబ్ సేవా దృక్పథం ఆదర్శప్రాయం

-షాద్‌నగర్‌లో 'డాన్ టూ డెస్క్' కార్యక్రమంతో విస్తృత సేవా చర్యలు

**షాద్‌నగర్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాసవి క్లబ్ షాద్‌నగర్ మరియు వనిత వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'డాన్ టూ డెస్క్' కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కార్యక్రమాల్లో క్లబ్ సభ్యులు అనేక హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బెజుగం రాజేశ్వరరావు, క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ వినయ సంతోషి, రీజియన్ చైర్మన్ అర్థం లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ప్రధాన కార్యక్రమాల్లో భాగంగా:**
- జానంపేట శివారులో రైతులను సత్కరించి వ్యవసాయ రంగ పట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.
-వీటి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నోట్‌బుక్స్, విద్యా సామగ్రిని అందించారు.




-ఎంఈఓ మనోహర్ సమక్షంలో విద్యార్థులకు క్లబ్ సభ్యులు నోటుబుక్స్ పంపిణీ చేశారు.
-దేశ రక్షణలో సేవలందించిన విశ్రాంత సైనికులను శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.
-చెప్పులు కుట్టే కార్మికులకు అవసరమైన కిట్లు, దేవాలయానికి 2,000 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను బహుకరించారు.

ఈ సందర్భంగా క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వరరావు మాట్లాడుతూ "ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవాధర్మాన్ని ప్రధానంగా ముందుకు తీసుకెళ్తోంది. ప్రతి కార్యక్రమం సమాజంలోని ఆవశ్యకతలపై దృష్టి సారించడమే లక్ష్యం" అని స్పష్టంగా పేర్కొన్నారు. షాద్‌నగర్ క్లబ్లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నవీన్ కుమార్, పిన్నం స్రవంతి, గుబ్బ సురేష్ కుమార్, పాపిశెట్టి స్వప్న, గుడిపల్లి వెంకటరమణ, దొంతు పాండురంగయ్య, వాడకట్టు విజయకుమార్, ఎల్కుర్తి శ్రీనివాస్, తాటి విజయ్, బండారి ఆనంద్, దండు రామ్మోహన్, గుడిపల్లి త్రినాథ్ కుమార్, రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కమీషనర్ గౌష్ ఆలం

**జమ్మికుంట, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణలు కమిషనర్‌కు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ సిబ్బంది గౌరవ వందనం ఇచ్చారు. స్టేషన్ పరిసరాలను పర్యవేక్షించిన కమిషనర్, హాజరైన సిబ్బంది పరేడ్‌ను తనిఖీ చేశారు. పోలీసులు ఉపయోగించే కిట్లను పరిశీలించి, రెయిన్‌జాకెట్లను అవసరమున్నప్పుడు సమర్థంగా వినియోగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఇవన్నీ స్టేషన్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డింగ్‌కు సన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కెమెరాలు పెంచే యోచనలో ఉన్నామని వెల్లడించారు. ఈ పనిలో ప్రత్యేక కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను ఆయన



ప్రశంసించారు. ఆ తరువాత స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికిచ్చిన బాధ్యతలు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో నమోదైన కేసుల సమాచారాన్ని సమగ్రంగా భద్రపరచాలని సూచించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి పెండింగ్ కేసుల పరిస్థితిపై సమీక్ష జరిపారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలను సెక్టార్‌లు, సబ్‌సెక్టార్‌లుగా విభజించి స్థానిక పోలీసులను కేటాయించాలని సూచించారు. కొత్తగా విధుల్లోకి వచ్చిన కానిస్టేబుళ్లకు రికార్డు నిర్వహణ, కోర్టు డ్యూటీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, సమన్లు వంటి అంశాల్లో అనుభవజ్ఞుల సహకారంతో నేర్చుకోవాలని చెప్పారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పోలీస్ సేవకు మూలాధారమని స్పష్టంగా పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలనీ, వారిపై తాజా సమాచారం తరచూ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఏసీపీ మాధవి, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణలతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌కు ఇంజనీరింగ్, లా కాలేజీల మంజూరు సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

**హుస్నాబాద్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ నియోజకవర్గానికి ఇంజనీరింగ్, లా కాలేజీల మంజూరు సందర్భంగా అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా ఘనంగా సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ కృషితో ఈ రెండు విద్యా సంస్థలకు కేబినెట్ ఆమోదం లభించడంతో కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాక త్రిమూర్తులు, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి మాట్లాడుతూ "ఈ ఏడాదినుంచే శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభమవడమంటే విద్యకు వేదిక, యువతకు విజయదిశ," అని అన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేయడం, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్ల మంజూరు, రెండులక్షల రుణమాఫీ వంటి చర్యలు ప్రజా ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. విద్య, వ్యవసాయం, హౌసింగ్ రంగాలలో సాధించిన పురోగతి పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు"ప్రజాపాలనలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి గ్రామంలో అభివృద్ధి జోరుగా సాగుతోంది" అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బండి కుమార్, వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, బద్దం రాజిరెడ్డి, తిరుపతి నాయక్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు బొమ్మ అభిలాష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్, మండల నాయకులు చింతల మల్లారెడ్డి, బందారం శ్రీనివాస్, కాశవిన్ రవి, తాడూరి ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

**కల్వకుర్తి, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అమెరికా ఇరాన్ పై దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ నాయకులు కల్వకుర్తిలో ని పాలమూరు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఫెయాజ్ సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య వారు మాట్లాడుతూ

యుద్దాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆర్థికంగా ఆరోగ్యపరంగా గత మొదటి ప్రపంచ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం పర్యవసనాలు చూస్తే అర్థమవుతుందని ఎక్కడ యుద్ధాలు జరిగినా అమెరికా జోక్యం చేసుకోవడం పరిపాటిగా మారిందని ప్రపంచంలో పరిస్థితులు చూస్తే మూడవ ప్రపంచాన్ని యుద్ధానికి దారి తీసేలా ట్రంపు వ్యవహార శైలి కనిపిస్తుందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం



పార్టీలకతీతంగా మేధావులు ఆలోచించాలని అమెరికా ప్రపంచ దేశాల లోని అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోవడం ఇతర దేశాలపై ఆంక్షలు దాడులు చేయడం అదేవిధంగా రెండు దేశాల మధ్య యుద్ధాలు సృష్టించి బాంబులు అమ్ముకోవడం వ్యాపారం చేసుకుంటుందని అన్నారు. ఇలాంటి విషయాలను అన్ని దేశాలలోని మానవతా వాదులు అందరూ వ్యతిరేకించాలని అన్నారు. మన దేశ అంతర్గత విషయాలలో జోక్యం చేసుకున్నా ,ట్యాక్సీలు పెంచుతామని చెప్పినప్పటికీ మోది నోరు మెదపకపోవడం చూస్తే మోది ట్రంపుకు భయపడుతున్నడని అమెరికాకు జూనియర్ భాగస్వామిగా వ్యవహరిస్తు ఉన్నట్టు ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్రెడ్డి,సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పరశురాములు సిపిఐ జిల్లా నాయకులు గోపాల్ శివ శంకర్ భరత్ మరియు సిపిఎం నాయకులు బొల్లె జగన్, బాలస్వామి సిఐటియు నాయకులు శంకర్ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలి..

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించనున్న ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున కరీంనగర్ లో బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25, 1975 అర్ధరాత్రి దేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ రోజులు ఆ చీకటి రోజులని, అలాంటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా కరీంనగర్ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఈఎన్ గార్డెన్లో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి, ప్రధాన వక్తగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరవుతారని తెలిపారు. బిజెపి శ్రేణులందరూ ఇట్టి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైదరామానుజం దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, వంగల పవన్, బండ రమణారెడ్డి , దూలం కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన నటుడు ఆమిర్ ఖాన్



**న్యూఢిల్లీ జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రముఖ సినీ నటుడు, నిర్మాత ఆమిర్ ఖాన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం తమ అధికారిక ఖాతా ద్వారా వెల్లడించింది. ఆమిర్ ఖాన్ ఇటీవల 'సితారే జమీన్ పర్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్ రావడంతో థియేటర్‌లలో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమాను ఢిల్లీలో ఒలింపిక్ ఛాంపియన్‌ల కోసం ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేయగా.. ఆమిర్ ఖాన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన రాష్ట్రపతిని కలుసుకున్నారు. ఈ సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**పెగడపల్లిలో 375 మందికి మంజూరు పత్రాలు, 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు**



**పెగడపల్లి, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెగడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 375 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో కలిసి మంత్రి అర్హులైన వారికి పత్రాలు అందజేశారు. అంతేగాకుండా రూ.18 లక్షల విలువైన 18 కళ్యాణలక్ష్మి చెక్కులు మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూప్రతి పేదింటివారి సొంత ఇంటి కల నెరవేర్చడం ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర వ్యాప్తంగా పైలట్ ప్రాజెక్టుగా ఒక్కో మండలంలో గ్రామాల ఎంపికతో ఇళ్లు నిర్మాణం సాగుతోందని చెప్పారు. రైతు భరోసా కింద రూ.13.57 కోట్లు, రైతు భీమా కింద రూ.2.25 కోట్లు, రుణమాఫీ కింద రూ.43.03 కోట్లు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ఇంకా అర్హులైన వారికి ఇళ్లు రాకపోతే నేరుగా తనను సంప్రదించాలని, ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం

**న్యూఢిల్లీ, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పలుమార్లు వాయిదా తర్వాత భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా రోదసి యాత్ర ఎట్టకేలకు ఖరారైంది. ఆయనతోపాటు మరో ముగ్గురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపుతున్న 'యాక్సియం-4' మిషన్‌ను బుధవారం చేపడుతున్నట్టు నాసా తాజాగా వెల్లడించింది. ఇందుకు సంబంధించి స్పేస్ ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్‌ను ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించబోతున్నారు'బుధవారం (భారత్‌లో రాత్రి 12.01 గంటలకు) మిషన్‌ను చేపట్టేందుకు సమాయత్తమవుతున్నారు. భారత కాలమానం ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు డాకింగ్ ప్రక్రియ ఉంటుంది. ఈ మిషన్‌కు పెగ్గీ విట్సన్ కమాండర్‌గా, శుక్లా మిషన్ పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. హంగేరీకి చెందిన టిబోర్ కపు, పోలండ్‌కు చెందిన స్లావోజ్ ఉనాన్సిక్-విస్నివిస్కిలు మిషన్ స్పెషలిస్టులుగా ఉన్నారు.మే 29న చేపట్టాల్సిన ఈ మిషన్ ఆరుసార్లు వాయిదా పడింది.

# కేఎల్ఆర్ కృషితో భరోసా నిధులు జమ

– సీఎం రేవంత్‌కు రైతుల ధన్యవాదాలు:ఇమ్మడి ప్రవీణ్ పటేల్



**మహేశ్వరం జూన్ 24 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మహేశ్వరం మండల రైతులకు రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మహేశ్వరం మండల రైతుల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఇమ్మడి ప్రవీణ్ పటేల్ మండల అధ్యక్షుడు,కిసాన్ కాంగ్రెస్ మహేశ్వరం మండలం.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలో రాష్ట్ర రైతుల ఖాతాల్లో జమచేసిన ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర రైతాంగం తరపున అభినందనలు తెలియజేశారు.

# ఓఆర్ఆర్ రైతులకు భరోసా నిధులు

–పోరాటానికి న్యాయం:మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,




**రంగారెడ్డి,జూన్ 24: నీలగిరి ఎక్స్** ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు చేయడం హర్షణీయమైన విషయం.రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 9 మండలాల రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వాలన్న డిమాండ్‌కు తగిన న్యాయం లభించింది.మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో రైతులతో కలిసి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం అందజేశారు.రైతుల ఆందోళనల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీని ఫలితంగా ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు కూడా రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని అధికారికంగా ప్రకటించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ–ఓఆర్ఆర్ పరిధిలోని రైతులకు రైతు భరోసా నిధులు మంజూరు కావడం రైతుల పోరాటానికి న్యాయం జరిగిన సంకేతం.ఇది ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శనం అని తెలిపారు.

# హుస్నాబాద్ ఇంజినీరింగ్, శాతవాహనలో లా కోర్సుల పై

సీఎం, మంత్రికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోన్స్ నరేందర్ రెడ్డి



**హుస్నాబాద్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్‌లో ఇంజినీరింగ్ కళాశాలకు కోర్సుల మంజూరు, కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో లా కోర్సుల ప్రవేశానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి, వివిఎన్ఆర్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన కృషిని ఆయన అభినందిస్తూ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. "విద్యా అభివృద్ధిని ముఖ్యఅజెండాగా తీసుకొని సీఎం రూపొందిస్తున్న విధానాలు దేశానికే ఆదర్శం," అని అన్నారు. విద్యారంగానికి విశేష నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మెరుగుపరచడంలో సీఎం చొరవ ప్రసంశనీయమని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ విద్యావేదికలకు ప్రాణం పోస్తున్నట్టు వ్యాఖ్యానించిన నరేందర్ రెడ్డి"ఇంజినీరింగ్ కాలేజీ కోర్సుల అమలుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి, శాతవాహనలో లా కోర్సులను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర నాయకత్వం చేసిన కృషి గర్వకారణం" అని తెలిపారు. ప్రభుత్వం ప్రతినిబింబించే విద్యావిధానాలకు తాము పూర్తి మద్దతుగా నిలబడతామని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**న్యూఢిల్లీ జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన 78వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్న విషయం తెలిసిందే. పాట్నాలోని నివాసంలో 78 కిలోల భారీ లడ్డూ కేక్‌ను పొడవైన కత్తితో కట్ చేశారు. ఆయన అనుచరులు, పార్టీ నేతలు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 'లాలూ యాదవ్ జిందాబాద్' అని నినాదాలు చేశారు.

# యాదయ్య వర్ధంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

**కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



**కద్తాల్, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)::**
కద్తాల్ మండల పరిధిలోని ముదివెన్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి జగన్, పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొని యాదయ్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగరి ప్రీతం మాట్లాడుతూ "యాదయ్య కుటుంబానికి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసి అన్ని విధాలా అండగా ఉంటాం. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి," అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా "కుటుంబానికి అన్ని విధాల సహకారం అందిస్తాం" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, మాజీ సర్పంచులు యాట నరసింహ, శంకర్, నరేందర్, ఎస్సీ సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

**-లెక్కల మాస్టార్‌పై పోక్సో కేసు నమోదు**
**-విధుల నుంచి తొలగించిన ప్రభుత్వం**



**సిమ్లా,-జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
24మంది విద్యార్థినులను వేధించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ఆ ఉపాధ్యాయుడుని విధుల నుండి తొలగించడంతో పాటు మూడు రోజుల పాటు కస్టడీ విధించినట్లు వెల్లడించారు. హిమాచల్ ప్రదేశ్‌లో సిర్మౌర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో నిందితుడు గణితశాస్త్రం బోధిస్తున్నాడు. 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయుని వేధింపుల గురించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు తమను అనుచితంగా తాకాడని 24 మంది విద్యార్థులు ప్రిన్సిపల్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులను ఒక సమావేశానికి పిలిపించారు. వారిలో చాలామందికి తమ పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి తెలియదని తేలింది. అనంతరం పాఠశాల అధికారులు ఈ ఫిర్యాదును పాఠశాల లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి పంపారు. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా మూడు రోజుల కస్టడీ విధించినట్లు తెలిపారు. విద్యాశాఖ సైతం వెంటనే స్పందించిందని, నిందితుడుని తక్షణమే సస్పెండ్ చేసిందని అధికారులు తెలిపారు. 'తీవ్రమైన,సున్నితమైన సమస్య'గా పేర్కొంటూ పాఠశాల డైరెక్టర్.. ఈ ఘటనపై వెంటనే విచారణ జరపాలని డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించారు.

# ఫ్రెంచ్ పర్యాటకురాలిపై అత్యాచారం..!



**ఉదయ్ పూర్ -జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫ్రాన్స్ దేశానికి చెందిన పర్యాటకురాలికి సిటీ చూపిస్తానంటూ ఓ ఉద్యోగి హోటల్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఉదయ్ పూర్ సిటీలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉదయ్ పూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్రాన్స్‌కు చెందిన యువతి ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్మిస్తున్న యాడ్ షూట్ కోసం భారత్‌కు వచ్చింది. ఏడాది వీసాపై గత నవంబర్ నుంచి ఆమె ఇక్కడ ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఉద్యోగి సిద్ధార్థ్ ఉదయ్ పూర్ సిటీ చూపిస్తానని చెప్పి యువతిని తన హోటల్ గదికి తీసుకెళ్లాడు. ఆమెపై అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలికి వైద్య పరీక్షలు చేయించిన పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# ఆపదలో ఆదుకున్న ఆత్మ బంధువులు..!

**-డీటీ రాజేష్ ఖన్నా కోసం తరలి వచ్చిన రెవెన్యూ బలగం**
**-కష్టాల కడలిలో తోడై నిలిచిన ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి**
**-మంగళ సూత్రాలను అమ్మి ఆస్పత్రి బిల్లులు చెల్లించాలనుకున్నా**
**-జేఏసీ నేతలతో వాపోయినా రాజేష్ ఖన్నా భార్య రమాదేవి...**



**హైదరాబాద్, జూన్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇంటికి పెద్ద దిక్కు అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యాడు. అప్పుసప్పు చేసినా ఆస్పత్రి బిల్లులు చెల్లించలేని దుస్థితి. చివరకు మంగళ సూత్రాలనైనా అమ్మి ఆస్పత్రి బిల్లులు చెల్లించాలనుకుంది ఆ ఇంటి ఆవిడ. దిక్కుతోచని స్థితిలో కష్టాల కడలిలో ఉన్న ఆ కుటుంబానికి రెవెన్యూ బలగం తోడై నిలిచింది. ఇదంతా ఎవరిదో కాదు. ఓ మధ్య తరగతి రెవెన్యూ ఉద్యోగి గాథ. వరంగల్ జిల్లా, నల్లబెల్లి డిప్యూటీ తహశీల్దార్ రాజేష్‌ఖన్నా కుటుంబ ధీన పరిస్థితి. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. లచ్చిరెడ్డి, మిగతా సంఘాలైనా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షంతో ఆస్పత్రికి వెళ్లి రాజేష్ ఖన్నాను పరామర్శించారు. అతడి కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. బంజారాహిల్స్‌లోని విరంచి ఆస్పత్రి నిర్వాహకులతో మాట్లాడి బిల్లుల భారం కూడా లేకుండా చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆస్పత్రి నుంచి క్షేమంగా ఇంటికి వెళ్లె విధంగా చేశారు. ఇదే కాకుండా వాహనాన్ని కూడా ఏర్పాటు చేసి రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకులుగా బాధ్యతతో పాటు మానవత్వాన్ని కూడా చాటుకున్నారు. మెరుగైన వైద్యం అందించడంతో పాటు బిల్లుల భారం లేకుండా చేసిన ఆస్పత్రి యజమాన్యానికి ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మాకు దుఃఖ సాగరంలో పెద్దదిక్కుగా నిలిచారు.. మీ రుణం మేము మర్చిపోలేము:రాజేష్ ఖన్నా భార్య రమాదేవి వైద్య ఖర్చుల కోసం ఎంతో దుఃఖంతో చివరికి తన మంగళ సూత్రాలను అమ్మి హాస్పిటల్ బిల్లులు చెల్లించాలనుకున్నా. ఎటూ దిక్కు తోచలేదు. నా బాధని, కుటుంబ కష్టాల్ని వీడియో రూపంలో పంపించాను. దాన్ని చూసి తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తక్షణమే ఆస్పత్రికి చేరుకున్నారు. ఏం భయ పడొద్దు, బాధ పడొద్దు మేమున్నాం మీకు తోడుగా అంటూ పెద్ద భరోసా ఇచ్చారు. అప్పుడు మా కుటుంబానికి కొండంత అండ దొరికినంత నమ్మకం వచ్చింది. ఆస్పత్రి యజమాన్యంతో మాట్లాడి రూ.7 లక్షల బిల్లులను మాఫీ చేయించారు. ఇంటికి క్షేమంగా చేరడానికి వాహనం ఏర్పాటు చేసి, నా భర్తకు పునర్జన్మని ఇచ్చి, నాకు నా కుటుంబానికి, నా పిల్లలకు కొండంత నిలిచారు. తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణగారు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బాణాల రామిరెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి బిక్షంగారు, ఇతర నాయకులకు, మాకు అన్ని రకాలుగా చేయూతనిచ్చిన అన్నలకు, అక్కలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన అనుకున్న వాళ్లు కూడా అడిగితే సహాయం చేయలేని ఈ రోజులలో కేవలం నా వీడియోని చూసి వెంటనే స్పందించి నా దుఃఖాన్ని చూసి నా భర్తని కాపాడడానికి ముందుకు వచ్చిన మానవతామూర్తులకు రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముఖ్యంగా హాస్పిటల్ యాజమాన్యం మా మా బాధలను, ఉద్యోగ సంఘాల వారు చెప్పిన కష్టాలను తెలుసుకొని సహాయం చేశారు. ఈ సందర్భంగా మీడియా ముఖంగా విరంచి హాస్పిటల్స్ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

**మహేశ్వరం, జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మూడు దశాబ్దాలుగా అట్టడుగు వర్గాలకు మార్గదర్శిగా నిలుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 7న పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలన్న సంకల్పంతో రంగంలోకి దిగింది. ఈ క్రమంలో మహేశ్వరం మండల పరిధిలోని గొల్లూరు, దుబ్బచర్ల గ్రామాల్లో మాదిగ చైతన్య సమావేశాలు బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కులాలుగా చైతన్యం కావాలి, సమాజంగా ఏకం కావాలి. మాదిగలందరూ తమ హక్కుల కోసం మేధోమౌలికంగా, రాజకీయంగా సిద్ధపడాలి. సామాజిక న్యాయం కోసం ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్ని అణగారిన కులాలకు మార్గసూచిగా మారింది," అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ "మందకృష్ణ మాదిగ ప్రారంభించిన ఉద్యమ ప్రభావంతో రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా అనేక అణగారిన వర్గాల్లో సామాజిక చైతన్యం చిగురించిందని" అన్నారు. ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, అమరుల కుటుంబాలకు ఉద్యోగం, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల అమలుకు అయ్యిన పోరాటాల్లో ఎమ్మార్పీఎస్ పాలుపంచుకున్నదని గుర్తుచేశారు. రాజకీయాల్లో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలన్న దిశగా అన్ని అణగారిన కులాలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జూలై 7న గ్రామగ్రామాన ఏకబిగిన మాదిగ మిత్రవర్గం, బహుజన సంఘాల సమక్షంలో ఉద్యమ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమానికి తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరిని అభినందనగా సన్మానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి రఘువరన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంవైఎస్ యువసేన, ఎమ్మెస్పి విభాగాల గ్రామ కమిటీల నూతన బాధ్యతధారులను కూడా ఎంపిక చేశారు.

# బ్లాక్‌మ్యాజిక్‌పై వెనక్కి తగ్గిన కేరళ ..

**బ్యాన్ విధించలేమని హైకోర్టుకు చెప్పిన సర్కారు**



**కొచ్చి జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కేరళలోని వామపక్ష ప్రభుత్వం .. బ్లాక్‌మ్యాజిక్ బ్యాన్ అంశంపై వెనక్కి తగ్గింది. చేతబడి, క్షుద్రపూజలు లాంటి అమానవీయ ప్రక్రియలను బ్యాన్ చేయాలనే చట్టాన్ని రూపొందించడం లేదని హైకోర్టుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. తమ విధానంలో భాగంగా రాష్ట్ర క్యాబినెట్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బ్లాక్‌మ్యాజిక్‌ను బ్యాన్ చేసే చట్టాన్ని తయారు చేస్తున్నారా అన్న అంశంపై కేరళ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.చీఫ్ జస్టిస్ నితిన్ జామ్‌దార్ నేతృత్వంలో ఆ పిల్‌ను విచారించారు. బ్లాక్‌మ్యాజిక్‌ను బ్యాన్ చేసే అంశంపై ముసాయిదా చట్టాన్ని రూపొందించినట్లు పిల్‌లో పేర్కొన్నారు. కానీ విస్తృత స్థాయిలో మంత్రివర్గం చర్చించిన తర్వాత.. 2023, జూలై 5వ తేదీన జరిగిన క్యాబినెట్ మీటింగ్ ఆ ముసాయిదాకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పిల్‌లో లేవనెత్తిన అంశాలను కోర్టు పరిశీలించినా.. ఆ ముసాయిదాను చట్టంగా మార్చాలని ప్రతినిధులపై వత్తిడి తీసుకురాలేమని కోర్టు చెప్పింది. చట్టం చేయలేని పక్షంలో.. చేతబడి, క్షుద్రపూజల్లాంటి వాటిని కంట్రోల్ చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చేతబడిని బ్యాన్ చేసే చట్టాన్ని రూపొందించాలని కేరళ యుక్తివాది సంఘం కోర్టులో పిల్ వేసింది. మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాల తరహాలో చట్టాన్ని తయారు చేయాలని డిమాండ్ చేశారు.

# భారత్‌కు శాంతి విలువ ఏంటో తెలుసు..

**-ఆపరేషన్ సిందూర్‌పై గౌతమ్ అదానీ**



**న్యూఢిల్లీ జూన్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి భారత్ ధీటుగా సమాధానం చెప్పిన విషయం తెలిసిందే. 'ఆపరేషన్ సిందూర్' తో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడులతో దాయాదికి భారీగా నష్టం వాటిల్లింది. భారత దళాలు చేపట్టిన ఈ ఆపరేషన్‌ను ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ ప్రశంసించారు.అదానీ గ్రూప్ 33వ వార్షిక సర్వసభ్య సమావేశంలో గౌతమ్ అదానీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించారని కొనియాడారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో మన దళాలు ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించారు. కీర్తి కోసం కాదు, పతకాల కోసం కాదు.. దేశం కోసం పోరాడారు. భారతదేశానికి శాంతి విలువ తెలుసు . అదే సమయంలో మనపై దాడి చేస్తే ఎలా స్పందించాలో కూడా తెలుసు' అని గౌతమ్ అదానీ వ్యాఖ్యానించారు. ఇక అదానీ డిఫెన్స్ డ్రోన్లు ఆపరేషన్ సిందూర్‌లో భాగమైనట్లు చెప్పారు. ఇదే సమయంలో ఈనెల 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై కూడా అదానీ స్పందించారు. ఈ దుర్ఘటనలో మరణించిన వారికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాదంలో 270 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.